# మంచు తెరలు

టి. సురేశ్ బాబు

''రాధా! కాఫీ పట్రా!'' హాల్లోంచి శాంతమ్మ కేకేసింది.

ఆ మాటలు విన్పించగానే కిచన్‌లో వంటపని చూస్తున్న రాధ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ముఖంలో ఏదో అవ్యక్తమయిన ఆందోళన. శరీరం మెల్లగా కంపించింది.

''అలాగే అత్తయ్యా!'' అంది కంగారుగా.

గబగబా చిక్కటి పాలతో కాఫీ చేసింది. ట్రేలో రెండు కప్పులు పెట్టుకొని హాల్లోకి వచ్చింది. అత్తయ్య శాంతమ్మ, పక్కింటి వనజమ్మతో పిచ్చాపాటీగా మాట్లాడుతోంది.

మెల్లగా తడబడుతూ వచ్చి ''తీసుకోండి అత్తయ్యా!'' అంది రాధ. శాంతమ్మ, వనజమ్మ ఇద్దరూ తీసుకున్నారు.

''ఎంతయినా నీవు చాలా అదృష్టవంతురాలివి వదినా!'' అంది వనజమ్మ.

''ఎందుకో'' దీర్ఘం తీసింది శాంతమ్మ.

''ఎందుకని అని అడుగుతావేంటి? ఈ వయస్సులో నీవు హాయిగా కృష్ణా, రామా అనుకుంటూ కోడలు చేత సేవలు పొందే భాగ్యానికి నోచుకున్నావు.''

''ఆ.. ఏం భాగ్యంలే! ఒకటి చేయమంటే ఇంకేదో చేస్తుంది'' అంటూ పెదవి విరిచింది శాంతమ్మ.

బెదురుగా చూసింది రాధ.

కాఫీ సిప్ చేసి ''ఛీ.. ఛీ..'' అంది శాంతమ్మ వనజమ్మవైపు సైగచేస్తూ.

''ఏమయ్యింది అత్తయ్యా?'' అడిగింది రాధ.

''ఇంకా ఏం కావాలి.. నీ ముఖంలావుంది... ఉప్పగా.''

''అవునమ్మా! చక్కెర బదులుగా ఉప్పు వేశావేమో తొందరలో'' అంది వనజమ్మ.

''లేదత్తయ్యా! చక్కెరనే వేశాను'' అంది రాధ.

''అయితే.. మేమే కావాలని ఇలా అబద్ధం మాట్లాడుతున్నామంటావా? ఏ పనీ చేయడానికి చేతగాదు గాని.. పైగా దబాయింపు ఒకటి.. వెళ్లు.. కాఫీనే ఇలా తగలెట్టావు... ఇక లోపల ఆ వంట ఎలావుందో చూడు.'' దాదాపు గాండ్రించింది శాంతమ్మ.

కనుల్లో నీళ్లు తిరిగాయి రాధకు. తలవంచుకొని లోపలికి నడిచింది.

''ఎలావుంది కాఫీ?'' అడిగింది శాంతమ్మ మెల్లగా.

''కాఫీ అదిరింది... అంతకంటే బాగా నీ యాక్షన్ అదిరింది.. ఇలాగే మెయిన్‌టెయిన్ చేశావా. ఇక నీకు తిరుగు వుండదు.'' అంది నవ్వుతూ వనజమ్మ.

• • •

రాత్రి ఎనిమిది గంటలు కావస్తోంది.

వరండాలో శాంతమ్మ కొడుకు రాకకోసం ఛైర్‌లో కూర్చొని ఎదురు చూస్తోంది. గుమ్మంలో నిలబడి ఏదో ఆలోచిస్తోంది రాధ. అత్తయ్యతో మాట్లాడాలంటే భయం...

అంతలో స్కూటర్ వచ్చిన శబ్దం... సుధాకర్ వచ్చాడు.

రాధ వెళ్లి గేటు తీసింది. సుధాకర్ పార్క్‌చేసి వచ్చాడు.

''ఏంరా సుధా! ఇంత ఆలస్యం అయ్యింది'' అడిగింది మృదువుగా శాంతమ్మ.

''అమ్మా! ఈరోజు మా ఆఫీస్‌లో ఇన్‌స్పెక్షన్ అని చెప్పాను కదా! ఆ తతంగం పూర్తయి, వారంతా వెళ్లేసరికి ఇదిగో ఈ వేళ అయ్యింది'' అన్నాడు సుధాకర్.

బ్యాగ్ అందుకొంది రాధ.

''ఏమండీ.. మీరు ముఖం కడుక్కొని రండి కాఫీ తెస్తాను. రిలాక్స్‌గా వుంటుంది'' అంది రాధ.

''అబ్బే వద్దు రాధా! చాలా ఆలస్యమయ్యింది కదా! భోజనం చేద్దాం.''

రాధ డైనింగ్ రూంలోకి వచ్చి మీల్స్ అరేంజ్ చేయసాగింది.

సుధాకర్, శాంతమ్మ లోపలికి వచ్చారు.

''అమ్మా రాధా! నీవూ సుధా కూర్చోండి నేను వడ్డిస్తాను'' అంది శాంతమ్మ.

''అదేం అత్తయ్యా! ముందు మీరూ, వారూ కాని వ్వండి... నేను తర్వాత.''

''ఫరవాలేదమ్మా! నేను తర్వాత తింటాను. మీ ఇద్దరినీ కన్నుల పండుగగా చూస్తూ నన్ను తృప్తి పొందనివ్వు. ఈ జీవిత చరమాంకంలో నేను ఇంతకన్నా కోరేదేముంది? నావాళ్లను కరువుదీరా చూసుకుంటూ ఇలా జీవించనీ. కూర్చో.. నాకు మీకన్నా కావలసినవారు ఇంకెవరున్నారు'' అంది బ్రతిమాలుతూ శాంతమ్మ.

రాధకు ఏం చెయ్యాలో పాలుపోలేదు.

''రాధా! కూర్చో. అమ్మ కోరిక కాదనకు'' అన్నాడు సుధాకర్.

ఇక తప్పలేదు రాధకు.. కాని మనసులో ఓ మూల భయం.. ఉదయం వనజమ్మగారి ముందు అలా.. ఇపుడు ఇలా..

శాంతమ్మ ప్రేమంతా రంగరించి కొసరి కొసరి వడ్డించింది.

వారు భోజనం చేశాక శాంతమ్మ కూర్చొంది. ఆమె భోజనం చేసేలోగా ఆవిడకు, వారికి పక్కలు వేసింది రాధ. సుధాకర్ బెడ్‌రూంలోకి వెళ్లిపోయాడు.. శాంతమ్మ పడుకొంది.

రాధ పాత్రలన్నీ తోముకొని కిచన్ శుభ్రం చేసుకునేసరికి తొమ్మిదిన్నర అయ్యింది. బెడ్‌రూంలోకి వచ్చింది. ఆఫీస్‌లో బాగా కలసిపోయాడేమో... అప్పటికే బాగా నిద్రలో మునిగిపోయాడు సుధాకర్.

మౌనంగా పడుకొంది రాధ.. మనసులో ఆలోచనలు పరిపరి విధాలుగా సాగుతున్నాయి.. గత జ్ఞాపకాలు చుట్టుముడుతున్నాయి.

అసలు ఎందుకిలా జరుగుతోంది?

తల్లి తండ్రి లేని అనాధనయిన నన్ను ప్రేమించానని చెబితే ఎంతో మంచి మనసుతో సుధాకర్‌ని పల్లెత్తు మాట అనక నీ మనసుకు నచ్చిన అమ్మాయిని చేసుకొమ్మని ఆనందంగా వివాహం జరిగించింది శాంతమ్మ.

పెళ్లయ్యాక అత్తలాకాదు అమ్మ ప్రేమను.. తనకు తెలియని అమ్మ అనురాగాన్ని చవి చూపించింది. సినిమాల్లో చూపించే అత్తగారి గయ్యాళితనం మచ్చుకైనా కన్పించలేదు.

మేనమామ యింట్లో పెరిగిన తనకు ఎన్నో కష్టాలు.. తల్లి తండ్రిని చిన్ననాడే పొట్టన పెట్టుకున్న నష్టజాతకురాలిని అని నీచంగా చూశారు. నిరంతరం సూటిపోటి మాటలతో బాధించారు. నరకం లాంటి ఆ యింటి నుంచి విముక్తి చెంది ఈ స్వర్గ ధామంలో అడుగుపెట్టింది.

ఆప్యాయంగా చూసుకునే భర్త.. అమ్మలా అనురాగాన్ని పంచే అత్తయ్య. తనకు వంట బాగా రావడంతో అత్తయ్యగారిని ఏపని చేయనియ్యక దేవతలా చూసుకునేది. తన సేవలకు మురిసిపోయేది అత్తయ్య.

అలాంటిది గత వారంరోజులుగా ఆయన ఆఫీస్‌కు వెళ్లగానే ప్రతిదానికి పెడర్థాలు తీస్తోంది. టిఫిన్ పెట్టినా.. అంట్లు తోమినా.. ఇల్లు కడిగినా.. బట్టలు ఉతికినా.. ప్రతిదానిలో తప్పులు వెదికి వెదికి మరీ

సాధిస్తోంది. తాను ఏ తప్పు చేయకపోయినా సాధిస్తోంది.

ఆయన ఆఫీస్ నుండి రాగానే అంతా మారిపోతుంది. మళ్లీ ఆప్యాయత.. అనురాగం.. ప్రేమ.

నిజానికి తన తప్పు ఏమిటో తనకు ఇంతవరకు తెలియలేదు. అంతా భగవదేచ్ఛ. ఏది ఎలా జరగాల్సి వుందో అది జరుగుతుంది. ఇలాంటి విషయాలు సుధాకర్‌కి చెప్పి ఆయన మనసు బాధపెట్టరాదు. ఆలోచిస్తూ అలాగే నిద్రలోకి జారుకొంది.

• • •

హాలులో బూజు దులుపుతోంది రాధ.

పది నిమిషాల క్రితమే సుధాకర్ అత్తయ్యగారిని రైలు ఎక్కించడానికి స్టేషనుకి వెళ్లాడు. వాళ్ల ఆడబడుచు ఆరోగ్యం సరిగా లేదని, అమ్మను చూడాలనిపిస్తోందని లెటర్ వ్రాయడంతో అత్తయ్యను విజయవాడకు పంపడానికి సుధాకర్ తీసుకెళ్లాడు.

ఇక దాదాపు పదిరోజులపాటు ప్రశాంత జీవనం..

ఛ.. ఛ.. తను ఇలా ఆలోచిస్తోందేవిటి? అత్తగారిపై తనకేకోపం లేదు. కాని ఈ ద్వంద్వ వైఖరి భరించలేకపోతోంది.

అంతలో ఫోన్ మ్రోగింది.

''హలో'' అంది.

''సుధాకర్‌గారి యిల్లేనా?'' అవతలినుంచి.

''అవును.. నేను వారి భార్యను. మీరు?''

''మీరు వెంటనే విజయ హాస్పిటల్‌కి రావాలి.''

''హాస్పిటల్‌కా.. ఎందుకు?'' కంగారుగా అంది రాధ.

''కంగారు పడకండి.. మీ వారికి, వారి అమ్మగారికి యాక్సిడెంట్ అయ్యింది. పదవ వార్డులో వున్నారు.''

''అలాగా.. మైగాడ్.. వెంటనే వస్తున్నా.'' అంటూ ఫోన్ పెట్టేసింది.

దుఃఖం తన్నుకు వస్తుంటే గబగబా బీరువాలో డబ్బులు తీసుకొని బయలుదేరింది.

• • •

''డాక్టరుగారు! ఏం జరిగింది?'' ఆదుర్దాగా అడిగింది రాధ.

''మీరేనా మిసెస్ సుధాకర్?'' అడిగాడు డాక్టరు.

''అవును సార్.''

''అయితే రండి'' అంటూ యింటెన్సివ్ కేర్ యూనిట్‌కి తీసుకెళ్లాడు.

అక్కడ సుధాకర్, అత్తయ్య. భోరున ఏడ్చింది రాధ.

''ఊర్కోమ్మా! మరేం ఫరవాలేదు. ముందుగా రక్తం ఇవ్వాలి.''

''త్వరగా తెప్పించండి డాక్టరుగారు.''

''అదికాదమ్మా! వీరి ఇద్దరిదీ ఓ నెగిటివ్ గ్రూప్. ఆ రక్తం లభించడం చాలా కష్టం. మావద్దలేదు. బయట ట్రై చేయాలి.''

''డాక్టరుగారు.. ప్లీజ్ త్వరగా.. ఎంత ఖర్చయినా ఫరవాలేదు.''

''ఎంక్వయిరీ కోసం వెళ్లారమ్మా.. ఆ.. అదిగో వచ్చారు.''

''సర్.. ఆ గ్రూప్ రక్తం లభించడం చాలా కష్టం అయ్యింది. చివరకు 500 ఎం.ఎల్ మాత్రం పంపిస్తామని చెప్పారు.'' చెప్పాడు ఆఫీస్ బాయ్!

''మైగాడ్! ఇప్పుడెలా. ఇద్దరికీ అవసరం'' కంగారుపడ్డాడు డాక్టరు.


''సర్.. నా రక్తం టెస్ట్ చేయండి.''

''చూస్తాను.'' అంటూ బ్లడ్‌తీసి టెస్ట్‌కి పంపాడు.

అదృష్టవశాత్తు గ్రూప్ మాచ్ అయ్యింది.

''ముందు ఈవిడ రక్తాన్ని వీరి అత్తగార్కి ఇవ్వండి'' అన్నాడు నర్స్‌తో డాక్టర్.

వెంటనే రాధను బెడ్‌పై పరుండ





## ప్రేమ

''డాక్టర్‌గారూ! మా ఆయనకు త్వరగా తగ్గేట్టు ట్రీట్‌మెంట్ చేయండి'' అభ్యర్థనగా అడిగింది భార్య.

''మీవారంటే మీకెంత ప్రేమండీ. వారికెంతో త్వరగా నయం కావాలని కోరుకుంటున్నారు'' ఆశ్చర్యంగా అడిగాడు డాక్టర్.

''ప్రేమా పాడా! రెండురోజులనుంచి హోటల్ భోజనం తినలేక చస్తున్నా. ఆయనైతే కమ్మగా, రుచిగా మంచి భోజనం వండి పెట్టేవారు'' అంటూ బాధగా చెప్పింది భార్య.

## మీటర్

''మీటరేసి నడిపితే తక్కువ పడ్తుందా, మీటరేయకుండా నడిపితే తక్కువ పడ్తుందా?'' అడిగాడు పల్లెటూరి ఆసామి.

''నేను ఆటో స్టార్ట్ చేయకుండా మీరు వెనుక నుంచి తోస్తే ఇంకా బాగా తక్కువ పడ్తుంది'' కొంచెం వెటకారంగా, కోపంగా అన్నాడు ఆటోడ్రైవర్.

## పిచ్చి

''ఇదివరకటి మీద మీవారికిప్పుడు పిచ్చి బాగా తగ్గినట్టుంది'' అడిగాడు డాక్టర్. ''అవునండీ. ఇదివరకైతే నేనే ఈ దేశానికి రాజు అనేవాడు.''

''మరి ఇప్పుడు?''

''నేను సైనికుడిని అంటున్నాడు'' చెప్పిందా ఇల్లాలు.

**-వాయిగండ్ల మురళీకృష్ణ** (ఒంగోలు)

## హెల్ప్

రైల్వే స్టేషన్‌లో 'మే ఐ హెల్ప్ యూ' అని వ్రాసివున్న బోర్డువెనుక కూర్చున్న అధికారిని ఓ ప్రయాణికుడు ఇలా అడిగాడు-

''టిక్కెట్‌కు డబ్బులు తక్కువ పడ్డాయి. ఓ పాతిక రూపాయలు హెల్ప్ చేస్తారా?''

**-రాచకొండ లక్ష్మీనారాయణరావు** (వరంగల్)

బెట్టారు. ఆమె రక్తాన్ని తీసి శాంతమ్మకు ఎక్కించారు. ఆమె యింకా కోమాలోవుంది. అంతలో ఓ దుర్వార్త అందింది.

బ్లడ్‌బ్యాంక్ నుంచి తెస్తున్న బాటిల్ పొరపాటున నర్స్ చేతిలోంచి జారి పగిలిపోయింది.

అది వినగానే రాధ హతాశురాలయ్యింది.

డాక్టరుగారు సుధాకర్‌ని పరీక్షించి కంగారుగా ''అయ్యో! సుధాకర్‌గార్కి తగిలిన గాయం నుండి బ్లడ్ లీక్ అవుతోంది.. ఇప్పుడెలా.. ఈ గ్రూప్ రక్తం ఎలా తేవాలి?'' అన్నాడు.

రాధకు ఓ ఆలోచన మెరుపులా తట్టింది.

తన ఫ్రెండ్ రమ్యది కూడా ఓ నెగిటివ్ గ్రూప్ అని గుర్తుకు వచ్చింది. అదృష్టవశాత్తు హాస్పిటల్ ప్రక్కనే గల ఓ ఆఫీస్‌లో వర్క్ చేస్తోంది. వెంటనే రాధ లేచి ''యిపుడే వస్తాను సర్'' అంటూ బయలుదేరింది.

రమ్యను కలిసి విషయం చెప్పింది. వెంటనే తిరిగి హాస్పిటల్‌కి వచ్చారు.

రమ్య రక్తం ఇచ్చి సుధాకర్‌ని ప్రమాదం నుండి కాపాడింది. ముందుగా సుధాకర్‌కి స్పృహ వచ్చింది.

''ఏమండీ'' అంటూ బెడ్ వద్దకు వచ్చింది రాధ. జరిగింది చెప్పింది.

''రమ్యగారూ! మీ సహాయానికి నా కృతజ్ఞతలు ఎలా చెప్పాలో..'' అన్నాడు సుధాకర్.

''అవేం మాటలు.. ఒక ప్రాణం కాపాడటం కంటే మరో గొప్ప విషయం ఏముంది. అందులో నా ఫ్రెండ్‌కి యిలా సహాయపడటం.. చాలా ఆనందం మీరు తిరిగి మామూలుగా అయినందులకు.'' అంది రమ్య.

''ఏమండీ.. ఓ మాట చెబుతాను ఏమీ అనుకోరు గదా!'' అంది రాధ.

''చెప్పు'' అన్నాడు సుధాకర్.

''ఇపుడు జరిగింది ఏదీ అత్తయ్యకు చెప్పకండి.''

''అదేంటి అలాగంటావు! మాకోసం నీవు ఎంతగా కష్టపడ్డదీ నీకు తెలుసా?''

''అదికాదండి.. నారక్తం అత్తయ్యగార్కి ఇచ్చినట్లు చెప్పవద్దు.''

''ఎందుకు రాధా!''

''అబ్బే మరేం లేదు..''

''లేదు రాధా! ఈమధ్య నీ మాటల్లో ఏదో ఆందోళన కనిపిస్తోంది. ఏదో విషయం వుంది. అది నాకు చెప్పరానిదా!''

''ఏమండీ'' అంటూ కన్నీరు కార్చింది.

''అసలేం జరిగింది రాధా!''

''ఏమండి! నాకు అత్తయ్య అత్తగారిలా కాక అమ్మలా వుందని ఎన్నోమార్లు చెప్పాను కదా.. ఈమధ్య ఎందుకో మీరు లేనప్పుడు సాధిస్తోంది'' అంటూ అంతా చెప్పింది.

''ఏమండీ! నేను ఏం తప్పు చేశానో తెలియడం లేదు. ఇపుడు నారక్తం ఎక్కించారని తెలిస్తే ఎంతగా అసహ్యించుకుంటుందో? ఎందుకంటే నేను ఇష్టం లేదుకదా.''

''అమ్మ గురించి తెలియదా! కాని ఏదో కారణం వుంది. నేను దీనిని పరిష్కరిస్తానులే.'' అన్నాడు.

అంతలోనే శాంతమ్మకు స్పృహ వచ్చింది. గాభరాగా రాధ బెడ్‌వద్దకు వచ్చింది. వెనుక మెల్లగా సుధాకర్...

''అత్తయ్యా! ఎంతపని జరిగింది.. భగవంతుడు చల్లగా చూశాడు'' అంది రాధ.

''అమ్మా! నిజం! దేవుని దయవల్ల మనకేం కాలేదు'' అన్నాడు సుధాకర్.

''నాయనా! నిన్ను మరలా చూస్తానని అనుకోలేదు'' అంది శాంతమ్మ.

''నీకోడలు లేకపోతే అసలు ఇద్దరం ప్రాణాలతో వుండేవాళ్లం కాదు.''

''ఏమిట్రా నువ్వు అనేది?''

''అమ్మా! రాధ మన ప్రాణాలకై ఎంతగా కష్టపడిందో తెలుసా?'' అంటూ అంతా చెప్పాడు.

శాంతమ్మ కనులు చెమర్చాయి.

''అమ్మా! నీకో విషయం తెలుసా? రెండు నెలల క్రితం రాధకు మంచి కంపెనీలో ఉద్యోగం వచ్చింది. కాని తను వెళ్లనని తెగేసి చెప్పింది. ఎందుకో తెలుసా? నేను కూడా ఉద్యోగానికి వెళితే ఇక అత్తయ్యను యింట్లో చూసుకొనేది ఎవరండి అని. తనకు లేని తల్లిదండ్రులను, కనిపించని ఆ దైవాన్ని మనలో చూసుకుంటూ ఆనందిస్తోంది. నిజంగా రాధ మన యింటికి రావడం మనం ఏ జన్మలో చేసుకున్న అదృష్టం. అయినా యివన్నీ నీకు ఎందుకు చెబుతున్నానో నీకు తెలుసు అనుకుంటున్నా.''

శాంతమ్మ ఆలోచనలో పడింది. ఛ.. యిలా మూర్ఖంగా చూశానుకదా! ఆ వనజమ్మ మాటలు ఆచరించాను. కోడలిని ప్రేమగా బాగా చూసుకుంటే కళ్లు నెత్తికెక్కి గౌరవం ఇయ్యరని, కొడుకు నుంచి వేరుచేస్తారని చెప్పింది. కొడుకు ముందు కోడలిని ఆప్యాయంగా చూస్తే కొడుకు యింకా గౌరవిస్తాడని, కొడుకు లేనపుడు సాధిస్తే కోడలు భయం కలిగి వుంటుందని చెబితే అలాగే చేసింది. కాని.. రాధ నేన తన ప్రాణం అని నిరూపించుకొంది. నేను ఎంతగ బాధపెట్టినా తాను తప్పు చేసినట్లుగానే భావించింది ఏనాడూ ఒక్కమాట అనలేదు. ఇలాంటి కోడలిన తాను సాధించాలి అనుకొన్నది? ఛీ.. తన మీద తన సిగ్గేసింది. తన మనసులోని మంచుతెరలు కోడమమతానురాగాల కిరణపుంజాలకు కరిగిపోయాయి

''అమ్మా! రాధ..!'' అంటూ ఆప్యాయంగా పిలిచింది.. శాంతమ్మ మిలమిల మెరిసే కనులతో...

★

